జిల్లా వ్యాప్తంగా 152 పరీక్షా కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు, 144 సెక్షన్ అమలు : తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేసినట్లు తిరుపతి జిల్లా పోలీస్ ఎస్పీ పి.పర మేశ్వర రెడ్డి తెలిపారు. తిరుపతి భవానినగర్ ఓరియంటల్ స్కూల్ మరియు రాయల్ నగర్ లోని సుధా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 10 వ తరగతి పరీక్షలు జరుగు కేంద్రాలను సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి తనిఖీ చేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీస్, విద్యా శాఖ అధికారులకు భద్రతా పరమైన అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో 152 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నా రని తెలిపారు. పరీక్షల కేంద్రాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలి పారు. తిరుపతి జిల్లా వాకాడు ప్రాంతానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన మూడు పరీక్షా కేంద్రా లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యా ర్థులు పరీక్షలకు వెళ్లే ముందు వారిని పూర్తిగా తనిఖీ చేసి అనుమతించడం జరిగిందని అన్నారు. ఎలాంటి మొబైల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులను విద్యార్థుల వద్దే కాకుండా పరీక్షా కేంద్రంలో పనిచేసే అధికారుల వద్ద కూడా ఉంచుకోకుండా తగిన జాగ్రత్త తీసుకున్నామని తెలియజేశారు. కట్టుది ట్టమైన భద్రతా ఏర్పాట్లు నడుమ పరీక్షలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అరెస్టు చేస్తామని, విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.పదవ తరగతి పరీక్ష జరుగు సమయంలో పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు, సెల్ ఫోన్ షాప్ లు మరియు ఎలక్ట్రానిక్స్ సంబంధపడిన షాప్స్ మొదలుగునవి మూసివేసమన్నరు. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ సురేంద్ర రెడ్డి, డిఎస్పీ వెస్ట్ నరసప్పా, ఎస్వీయు సిఐ రవీంద్రనాథ్, ఈస్ట్ సిఐ శివప్రసాద్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఉచితంగా ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి. బాలకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇల్లు కట్టిస్తామని మాట ఇచ్చి ఇళ్ల నిర్మాణం జరపకపోగా కనీసం ఆ ఇంటి అవసరానికి అవసరమైనన్ని రూపాయలు కాకపోయినా కనీసం ఐదు లక్షల రూపాయలు అయినా ప్రతి లబ్ధిదారుడికి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు సోమవారం వెంకటగిరి టౌన్ రెండవ సచివాలయం వద్ద గ్రామ సచివాలయ కార్యదర్శికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పి. బాలకృష్ణ మాట్లాడుతూ జగనన్న ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలతో పాటు సిమెంటు ఇసుక కమ్మి ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలకు కనీసం మూడు సెంట్లు ఇంటి స్థలం పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఐదు లక్షల రూపాయలు మంజూరు కొరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులు పాటు నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెంజీ వరుణ్ కుమార్, ఆశం రామయ్య, డి భాస్కర్ , జువ్వలగుంట మల్లయ్య , రామచంద్రయ్య, పెంచలమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

పక్కా గృహాలకు రూ.5 లక్షలు మంజూరు చేయాలి

టిడ్కో లబ్ధిదారులకు ఇండ్లు చూపించాలి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జగనన్న కాలనీలోని పక్కా గృహాలకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు సచివాలయం కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం శ్రీకాళహస్తి ఏరియా కార్యవర్గ సభ్యులు రుద్రపాకు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పక్కా గృహాలకు రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ తొట్టంబేడు సచివాలయం కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రుద్రపాకు శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న పక్కా గృహాలకు ప్రస్తుతం ఇస్తున్నటువంటి లక్ష 80 వేల రూపాయలు ఏమాత్రం సరిపోదని, ఈరోజు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాల యంలలో జరిగే ఆందోళనలో భాగంగా ధర్నా చేయడం జరిగిందన్నారు. ధర్నాకు ముఖ్య అతిథులుగా వ్యవసాయం సంఘం జిల్లా అధ్యక్షులు జె.తులసి రాజన్, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పక్కా గృహాలకు ప్రస్తుత ఇస్తున్న టువంటి లక్ష 80 వేల రూపాయలు నిరుపేదలకు ఏ మాత్రం సరిపోదని, పెరిగిన స్టీలు, సిమెం టు, ఇసుక ధరలు విపరీతంగా పెరిగి ఆకాశాన్ని అంటాయని, దానికి అనుగుణంగా నిరుపే దలైన అర్హులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవి ధంగా టిడ్కో లబ్ధిదారులకు చూపించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎం. నరసయ్య, క్రిష్టమ్మ, టి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి మీ బొజ్జల పాదయాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

- పోస్టర్లను ఆవిష్కరించిన బృందమ్మ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఈ నెల 5వ తేది నుంచి బొజ్జల సుధీర్‌రెడ్డి చేపట్టే ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం పాదయాత్ర పోస్టర్లను బొజ్జల బృందమ్మ ఆవిష్కరించారు. ఈ నెల 5వ తేదీన జరిగే శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ పోలూరు శ్రీనివా సులురెడ్డి ఆధ్వర్యంలో మీ కష్టం నా కష్టంగా ప్రజా సమస్యలపై పోరాటానికి ఇంటింటికి మీ బొజ్జ ల పోస్టర్లను ఏర్పాటు చేశారు. పోస్టర్లను మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చినప్ప టి నుండి మహిళలపై అత్యాచారాలు విరిగిపోయాయని, ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం, అక్రమ కేసులు పెట్టడం ఎక్కువైపోయాయని, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు టిడిపి నాయ కులపై దాడులు చేస్తూ, తిరిగి టిడిపి నాయకులు పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు పెడుతు న్నా రని, ఇంత అన్యాయం ఏ ప్రభుత్వంలో చూడలేదని వాపోయారు. అందుకనే సుధీర్ బాబు ప్రజ ల యొక్క కష్టం తెలుసుకోవాలని ఇంటింటికి మీ బొజ్జల అని పాదయాత్రకు శ్రీకారం చుట్టారని, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ని నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

పదవ తరగతి పరీక్షలకు 12మంది గైర్హాజరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలంలో పదవ తరగతి పరీక్షలకు మొదటి రోజైన సోమవారం 12మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖాధికారిణి భువనేశ్వరి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం, గ్రామీణ ప్రాంతంలో మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో మొదటి రోజున 2,141 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా... 2,132 మంది హాజరైనట్లు ఆమె తెలిపారు.మొదటి రోజున 11 కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు భువనేశ్వరి చెప్పారు.

జిల్లాల విభజనతో ప్రజలకు అందుబాటులో పాలనావ్యవస్థ

ఈ నెల 15న 15వేల గృహాలు ప్రారంభించడానికి సన్నాహాలు: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : గత సంవత్సరం ఏప్రిల్ 4 న జిల్లాల పునర్విభజనతో తిరుపతి జిల్లా కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరుని పాదాల చెంత ఏర్పడటం, స్వామివారి ఆశీస్సులతో తిరుపతి జిల్లా సంక్షేమ పథకాల అమలులో, అభివృద్ధిలో అందరి సహకారంతో సమర్థవంతంగా ముందుకువెలు తున్నామని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. జిల్లా ఏర్పడి ఈనెల 4 నాటికి ఏడాది పూర్తి కావడం సంతోషంగా ఉందని.మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్.సంక్షేమ పథకాలు: దాదాపు 27 సంక్షేమ పథకాలకు పైగా వై.ఎస్.ఆర్ రైతు భరోసా, జగనన్న అమ్మ ఒడి, వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక, వై.ఎస్.ఆర్. వాహన మిత్ర ఇలా ఎన్నో పథకాల ద్వారా జిల్లాలో 24,42,699 మంది లబ్ధిదా రులకు ఈ ఏడాది రూ.2378 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ అయిందని, పథకాల సద్వినియోగంతో అనేక మంది మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడం, బ్యాంకు రుణాలను 98 శాతం తిరిగి చెల్లింల్లో జిల్లా వుండటం సంతోషంగా వుంది. నవరత్నాలు పేదలం దరికీ ఇళ్ళు : పేదల సొంతింటి కల సాకారం అవుతోంది, జిల్లాలో మొదటి విడత లో 73,723 మహిళా లబ్ధి దారులకు గృహాలు మంజూరు కాగా, తిరుపతి జిల్లా ఏర్పడ్డ నాటికి 700 గృహాలు మాత్రమే పూర్తి అయ్యాయని, ఈ నెల 15 నాటికి 15000 గృహాలు సామూహిక గృహ ప్రవేశాలను ప్రారంభిం చడానికి కృషి జరుగుతోంది, తిరుపతి నగర లబ్ధిదారులు 20 వేలకు పైగా ఉండటం, లబ్ధిదారులు కేటగిరి -3 ఎంపిక చేసుకోవడంతో తప్పనిసరి కాంట్రాక్టర్లు నిర్మించాల్సి ఉన్నందున ఆలస్యానికి కారణం, అయినా రాష్ట్రంలో తిరుపతి జిల్లా గృహ నిర్మాణాలలో 5 వ స్థానంలో ఉంది. పారిశ్రామిక అభివృద్ధి: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు జిల్లాలో అనుకూల వాతావరణం, వసతులు ఉంది. జాతీయ రాష్ట్ర రహదారులతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయాలు చెన్నై, బెంగళూరు, తిరుపతి, సీ- పోర్టులు వంటి రవాణా సౌకర్యాలు ఉండటం, ఎ.పి.ఐ.ఐ.సి. భూములు అందుబాటులో ఉండటం, విసిఐసి కారిడార్ భూసేకరణ తో పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధికి దోహదపడుతుంది. గత ఏడాది జిల్లా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 15 పెద్ద పరిశ్రమలు పారిశ్రామిక పెట్టుబడులు రూ.5409 కోట్లతో 1835 మధ్య తరహా చిన్న పరిశ్రమలు ప్రారంభమై 15696 మందికి ఉద్యోగాల కల్పన జరిగింది. రానున్న ఏడాది మరో 14 పెద్ద పరిశ్రమలు రూ.12,357 కోట్ల పెట్టుబడితో నిర్మాణాలు సాగుతున్నాయి, ప్రారంభానికి పలు పరిశ్రమలు సిద్ధం అవుతున్నాయి. దీనివలన మరో 21,626 మందికి ఈ ఏడాది పరిశ్రమల్లో ఉపాధి , ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. వై.ఎస్.ఆర్. జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష: దాదాపు 100 సంవత్సరాల తరువాత ప్రతిష్టాత్మకంగా జిల్లాలో మొదటి విడత 69 గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి సచివాలయ స్థాయిలోనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు నాంది పలికాం. రెండవ విడతలో 208 గ్రామాలలో ప్రారంభించి ఏప్రిల్ ఆఖరు నాటికి రీ సర్వే పూర్తి చేయనున్నాం. ఇందువల్ల రెవిన్యూ సమస్యలకు పూర్తి పరిష్కారం జరుగుతున్నది.స్పందన : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాతమకంగా చేపడుతున్న స్పందన కార్యక్రమం సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించి స్పందన కార్యక్రమంలో ఇప్పటి వరకు 12,422 వినతులను అందాయి. అందులో 563 మాత్రమే వివిధ దశలలో పరిశీలనలో ఉన్నాయి. వీటిని కూడా నిర్ణీత సమయంలోగా పూర్తి స్థాయిలో పరిష్కరిస్తాం. ప్రతి అర్జీ జవాబుదారీ తనంతో, అర్థవంతంతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకుంటున్నాం. అలాగే స్పందన అర్జీలను ప్రభుత్వ పనిదినాలలో సాయంత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు సచివాలయాలలో స్వీకరించే విధంగా ఏర్పాటు ఉంది. గ్రామ సచివాలయాలు: జిల్లాలో 691 గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజలకు స్థానికంగానే పౌర సేవలు అందుతున్నాయి. రైతు భరోసా కేంద్రాలు: జిల్లాలో 445 రైతుల భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధృవీకరించిన విత్తనాలు, ఎరువులు రాయితీ కల్పించి డిజిటల్ కియోస్క్ ల ఏర్పాటుతో రైతులకు అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలతో శిక్షణ ఇవ్వడం, విత్తు నుండి విక్రయం దాకా రైతుకు అందుబాటులో తీసుకువచ్చాం. వై.ఎస్.ఆర్ యంత్ర సేవ పథకం : రైతులకు దాదాపు 308 ఆర్.బి.కె ల పరిధిలో కస్టమర్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి వ్యవసాయ యాంత్రిక పరికరాలు, ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాలు వంటివి రైతులకు అందుబాటులోకి తెచ్చాం. పేద విద్యార్థులకు ఉచిత ప్రైవేటు కార్పోరేట్ విద్య : ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాల విద్యార్థులకు ప్రైవేట్ అన్ ఎయిడెడ్ విద్యాసంస్థల్లో, 2023-24 విద్యా సంవత్సరం 1వ తరగతిలో అడ్మిషన్ కొరకు ఏప్రిల్ 1వ తేదీ నాటికి 5 సంవత్సరాలు వయస్సు పూర్తి అయిన పిల్లల వివరాలతో ఏప్రిల్ 10 వ తేదీ లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఉచితంగా సంచివాలయల నుండే చేసుకునే వీలు కల్పించాం, ఈ ఏడాది జిల్లాలో 423 ప్రైవేట్ , అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 4230 మందికి 1 వ తరగతిలో అడ్మిషన్ కు అవకాశం కల్పిస్తున్నామన్నారు.

శ్రీనివాసపురంకాలనీ సదను పేరుతో కాంట్రాక్టర్ల మాయాజాలం..!

కాంట్రాక్టర్ల చేతివాటంతో ప్రభుత్వ భూముల నుండి తరలిపోతున్న మట్టి,గ్రావెల్..!

మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేసేది ఎవరు..?

విశాలాంధ్ర- నాయుడుపేట: డివిజన్ పరిధిలో మట్టి మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోయింది.ధనార్జనే ధ్యేయంగా ఎంచుకున్న కొందరు కాంట్రాక్టర్లు,నాయకులు ప్రభుత్వ భూముల్లో మట్టి గ్రావెల్ ను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.నాయుడుపేట డివిజన్లో వెలస్తున్న అక్రమ లేఔట్లకు, జగనన్న కాలనీలకు ప్రభుత్వ భూముల్లోని మట్టి గ్రావెల్ అక్రమంగా తరలిపోతుంది. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీని వాసపురంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ స్థలాలను చదును చేయడం కోసం పక్కనే ఉన్న సర్వే నంబర్ 112 లోని అటవీ ప్రాంతంలోని మట్టిని జెసిబి లతో నింపి ట్రాక్టర్ల ద్వారా జగనన్న కాలనీకి తరలిస్తున్నారు.అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏపుగా పెరిగిన నీలగిరి తగిలం, కానుగ, నెల్లి,ఉసిరి, ఏ ఫరం వంటి చెట్లను ధ్వసం చేస్తూ మట్టిని తరలించకపోతున్నారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతులు పొందిన తర్వాతే మట్టి,గ్రావెలను తరలించాలి.కొందరుఅవినీతిఅధికారులఅండతోకాంట్రాక్టర్లుమట్టిగ్రావెల్‌ను తరలించకపోతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాసిల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో మట్టి మాఫియా జరుగుతు న్నప్పటికీ పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.లక్షలాది రూపాయలు విలువ చేసే మట్టి, గ్రావెల్ తరలించి జేబులు నింపుకుంటున్న కాంట్రాక్టర్లకు అటు రాజకీయనాయకులు, ఇటు అధికా రులు అండపుష్కలంగాఉందన్నఆరోపణలువినిపిస్తున్నాయి. దీనితో మట్టి మాఫియా కాంట్రాక్టర్లు చెల్లరేగిపో తున్నారు. ప్రభుత్వముల తోపాటు ఫారెస్ట్ భూములను సైతం వదిలిపెట్టడం లేదు.నాయుడుపేట డివిజన్లో జరుగుతున్న మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేసి బాధ్యులపై చర్య తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పది పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:-మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు ప్రారంభమయ్యాయి,పరీక్ష నిర్వహణ అధికారులు విద్యార్థుల అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు, రెండు పరీక్ష కేంద్రాలుగా విభజించి ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు,పదవతరగతి పరీక్షలకు మండలంలోని నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు తో పాటు మూడు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన పదవతరగతి విద్యార్థులు హాజరయ్యారు,'ఎ' కేంద్రంలో 201 మంది విద్యార్థులు,'బి' కేంద్రంలో 193 మంది, మొత్తం 394 మంది విద్యార్థులు హాజరు కావాలి 5 మంది విద్యార్థులు హాజరు కాలేదు, మునుపెన్నడు లేనివిధంగా ప్రతి విద్యార్థిని పరిశీలించి పరీక్ష గదిలోకి పంపారు,ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష కేంద్రాల చిప్ ఆవుల మునిసుబ్రహ్మణ్యం, దయాకర్ లు పరీక్షలు పోలీస్ బందోబస్తు మధ్య భద్రత చర్యలు తీసుకున్నారు.

జగనన్న కాలనీ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఉచితంగా ఇవ్వాలి

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి. బాలకృష్ణ డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇల్లు కట్టిస్తామని మాట ఇచ్చి ఇళ్ల నిర్మాణం జరపకపోగా కనీసం ఆ ఇంటి అవసరానికి అవసరమైనన్ని రూపాయలు కాకపోయినా కనీసం ఐదు లక్షల రూపాయలు అయినా ప్రతి లబ్ధిదారుడికి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు సోమవారం వెంకటగిరి టౌన్ రెండవ సచివాలయం వద్ద గ్రామ సచివా లయ కార్యదర్శికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పి. బాలకృష్ణ మాట్లా డుతూ జగనన్న ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలతో పాటు సిమెంటు ఇసుక కమ్మి ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలకు కనీసం మూడు సెంట్లు ఇంటి స్థలం పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఐదు లక్షల రూపాయలు మంజూరు కొరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులు పాటు నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెంజీ వరుణ్ కుమార్, ఆశం రామయ్య, డి భాస్కర్ , జువ్వలగుంట మల్లయ్య , రామచంద్రయ్య, పెంచలమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -తిరుపతి: పెళ్లకూరు మండలంలో మండల తాసిల్దార్ ఎస్ రామయ్య సోమవారం శి రసనం బేడు సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ విధులకు సంబంధించి సిబ్బందితో మాట్లాడి సమయపాలన పాటించి ,ప్రజలకు సకాలంలో ప్రజా సమస్యలను తీర్చాలని తెలియజేశారు, ఈ సందర్భంగా సంబంధిత రికార్డులు పరిశీలించారు.యూనిఫామ్ ధరించాలని ,క్రమశిక్షణతో మెలగాలని తెలియజేశారు. అనంతరం సీఎస్ పేట, శిరస్మంబేడు వద్ద గ్రావెల్ రవాణా అవుతున్న ప్రాంతాలను, తల్వాయిపాడు వద్ద వెంచర్లు పరిశీలించారు. శిరసానంబేడు మరియు చెన్నప్ప నాయుడుపేట నందు అక్రమ రవాణాలను వెంటనే ఆపించడం జరిగింది. రాత్రిపూట డ్యూటీ వి ఏ ఏ గురునాథం నియమించడం జరిగింది. రాత్రిపూట గ్రావెల్ అక్రమ రవాణాకు పాలు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మార్వో రామయ్య తెలియజేశారు.

అక్రమ లేఔట్ల విషయమై కలెక్టర్‌కు వినతి పత్రం

విశాలాంధ్ర -తిరుపతి: పెళ్లకూరు మండల పరిధిలోని తాళ్వా యిపాడు గ్రామం వద్ద ఉన్న అక్రమ లేఔట్ ల పై సోమవారం కలెక్టర్ ఆఫీస్ నందు స్పందన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కోదండరామిరెడ్డికి వినతి పత్రం అందజేసి, ప్రభుత్వ జీవో ప్రకారం మా గ్రామానికి న్యాయం చేయాలని కోరిన తా ళ్వా యిపాడు గ్రామ ప్రజలు. 2018 సంవత్సరంలో ఈ వెంచర్ వేశారని, అప్పటినుండి గ్రామపంచాయతీ ప్రజలకు మరియు వెంచర్ ఓనర్లకు గవర్నమెంట్ జీవో ప్రకారం పది పర్సెంట్ ల్యాండ్ వదిలి డెవలప్ చేసుకోవాలని, వెంచర్ ఓనర్లు అలా చేయనందున, ఆ విషయమై 11 మంది మీద కేసు ఉన్నట్లు అర్జీలో పేర్కొన్నారు సంబంధిత అధికారులు ఇకనైనా మా గ్రామానికి న్యాయం చేయాలని వారు కోరినారు.

సచివాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర - తిరుపతి: 14 వ వార్డు పరిధిలోని ఎనిమిదవ సచివాలయంలో వార్డు కౌన్సిలర్ అరి శంకరయ్య ఆధ్వర్యంలో లిస్ప ందన కార్యక్రమం నిర్వహించడం జరిగి ంది.ఇందులో భాగంగా శంకరయ్యమాట్లాడుతూ మన ప్రియ తమ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిఅధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేసే దిశగా అడుగులు వేయా లని గొప్ప గా ఆలోచించి స్పందన కార్యక్రమాలు మన జగనన్న నిర్వహిస్తున్నారని ఈ ప్రభుత్వ హయాంలో అర్హులు అయితే చాలు అని ప్రభుత్వ పథకాలు అందుతాయని కులం మతం చూడకుండా ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మా జగనన్న ప్రభుత్వం అని తెలియజేశారు.

ఆటో కార్మికులు పుత్తూరు పరిధిలో గేటు రుసుం బాదుడే బాదుడు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణవనం మండల కేంద్రంలోని పుత్తూరు నారాయణవనం నిత్యం 200 ఆటో డ్రైవర్లు వృత్తితో నడుపుకుంటూ తన కుటుంబాన్ని జీవనో పాధిగా ఎంచుకున్నారు తమ కుటుంబాన్ని పోషించుకుంటూ వీరిపైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆటో కార్మికులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పదివేల రూపాయలు ఆటో డ్రైవర్ కి సహాయం చేశారు రాష్ట్ర ప్రభుత్వం వారి పైన సానుభూతి కలిగి ఉంటే పుత్తూరులో మున్సిపల్ పరిధిలో టెండర్ పాడుకొని గుత్యాదారులు ఒక ఆటోకి గేటు రుసం పది రూపాయల చెల్లించగా అదనంగా 20 రూపాయలు చెల్లించాలని గుచ్చేదారులు డిమాండ్ చేస్తున్నారు ఆటో కార్మికులందరూ ఏకమై పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కే ఎల్ ఎన్ రెడ్డి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని వినత పత్రం సమర్పించుకున్నారు వెంటనే కమిషనర్ సానుకూ లంగా స్పందించి మీరు ఇచ్చిన ఫిర్యాదు టెండర్ ని పిలిపించి ఆటో డ్రైవర్ కి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు నాయకులు తదితరు పాల్గొన్నారు.

ఈ నెల 12వ తేదీ నుంచి మీ ఇంటికి... మీ పులివర్తి నాని కార్యక్రమం

- టిడిపి తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : ఈ నెల 12వ తేదీ నుంచి మీ ఇంటికి... మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తిరుపతి రూరల్ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి తెలిపారు.తిరుపతి రూరల్ మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రూరల్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచనలతో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పులివర్తి నానిని ప్రకటించారని తెలియజేశారు.ఈ సమా వేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మొదటగా ఏప్రిల్ 12వ తేదీ నుండి మంగళం పరిధిలోని పంచాయ తీలైన సప్తగిరి కాలనీ పంచాయతీ నుండి "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమాన్ని మొదలు పెడతామని ఇందులో భాగంగా టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ప్రతి ఇంటికి వెళ్తారని తెలియజేశారు.మొదటగా తిరుపతి రూరల్ మండల పరిధిలో ప్రచారం ముగిస్తామని చెప్పారు.చంద్రగిరి నియోజకవర్గంలో సాక్షాత్తు సీఎం జగన్ మోహన్ రెడ్డి పోటీ చేసిన పులివర్తి నాని విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.లోకేష్ చేపడుతున్న యువగళం పాదయా త్రకు ప్రజల నుండి వచ్చిన మద్దతు కావచ్చు,ఎమ్మెల్సీ ఎలక్షన్లో గెలిచిన సీట్లు వల్ల కావచ్చు మా ఓటు బ్యాంకు పదిలంగానే ఉందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మధు,మునిశేఖర్,భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు,కత్తి సుధాకర్,క్రిష్ణ మూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వార చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి: పెళ్లకూరు మండలంలో సిరసనంబెడు గ్రామం నందు కేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చలివేంద్ర ఓపెన్ చేయడం జరిగింది. ఈ వేసవికా లంలో శిరసునంబేడు గ్రామంలో జడ్పీ హై స్కూల్ నందు మరియు మాతమ్మ గుడి దగ్గర చలివేంద్ర ఓపెన్ చేయడం జరిగింది .కేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ప్రతిరోజు కుండలో త్రాగునీరు పోసి శుభ్రంగా ఉంచుతాము ప్రతి ఒక్కరు కుండలో నీళ్లు తాగాల్సిం దిగా కె ఆర్ ట్రస్ట్ బిల్ నిర్వహలు తెలియజేశారు. కేఆర్ ట్రస్ట్ బిల్ సంస్థ పేదవాడికి ఉపయోగపడే విధంగా ఉం టుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుంపటి సునీల్, సిసింద్రీ, దామోదర్, తిరుమల పాల్గొన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటీ, రామచంద్రాపురం, దక్కిలి, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, సదుం, సోమల, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

నిరుద్యోగులను మోసం చేసిన ముఖ్యమంత్రి

టిడిపి ఇన్చార్జ్ చల్లా బాబు రెడ్డి ఆరోపణ

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామ చంద్రారెడ్డి సోమవారం రోజున వారి నివాసం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో యువతకు నిరుద్యోగులకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నమ్మబలికి యువత నిరుద్యోగుల ఓట్లను దండుకొని ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఏ ఒక్క ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదని ముఖ్యంగా రాష్ట్రంలో మద్యం డ్రగ్స్ గంజాయి విస్తరింపజేసి వాటికి అనేక మంది యువతను, నిరుద్యోగులను బానిసలను చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దౌర్జన్యాలు దుర్మార్గాలు కబ్జాలు తప్ప ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేసిన పాపాన వైయస్సార్ పార్టీ ప్రభుత్వం పోలేదన్నారు దోచుకోవడం దాచుకోవడం తప్ప ఏ వర్గానికి న్యాయం చేయలేదని విమర్శించారు. మొన్నటికి మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు యువత వైఎస్సార్ పార్టీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పులు తెలుసుకొని నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయంటూ ప్రజలు నిరుద్యోగులు, ఉద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రంలో ని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయ ప్రాంగణంలో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో కుప్పం పి.ఇ.ఎస్ వైద్య కళాశాల వారి సహకారంతో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మండల వ్యాప్తంగా వివిధ జబ్బులతో బాధపడుతున్న సుమారు 536 మంది రోగులు పాల్గొన్నారని వీరిలో 62 మందికి పెద్దాసుపత్రికి రెఫర్ చేసినట్లు అదేవిధంగా కంటి సమస్య లతో బాధ పడుతున్న 22 మందికి శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. వారికి కుప్పం పీఈఎస్ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించి వారు కోలు కునే వరకు ఎన్టీఆర్ ట్రస్టు తరుపున వారికి ప్రత్యేకంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ మరియు మండల తెదేపా అధ్యక్షుడు ఆనందరెడ్డి తెలిపారు. మెగా వైద్య శిబిరం పీఈఎస్ ఆసుపత్రి నుండి అనుభవలైన వైద్యులచే రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంజనేయ రెడ్డి సీతాపతి రామకృష్ణప్ప మునస్వామి, నియాజ్ మరియు పీఈఎస్ వైద్య సిబ్బంది డాక్టర్ సుష్మిత డాక్టర్ సాయి నిఖిలేశ్వర్ డాక్టర్ సత్య శీలన్ డాక్టర్ రీహానా ఫర్నాజ్ డాక్టర్ మానస రెడ్డి డాక్టర్ నరేష్ డాక్టర్ అపర్ణ మరియు రోగులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : ఉపాధి పనులు వేగవంతం చేయాలని పాలసముద్రం ఎంపీడీవో శ్రీనివాసన్ అన్నారు సోమవారం నాడు పాలసముద్రం మండలం ఆముదాల పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వం దినసరి కూలీల వేతనం పెంచిందని అంతేకాకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నారని కావున మీరు కూడా పనులు నాణ్యతగా చేసుకొని లబ్ది పొందాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ సిబ్బంది కూడా ఎప్పటికప్పుడు కొత్త పనులను గుర్తించాలన్నారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు తప్పనిసరిగా పనులు కల్పించాలని ఆయన ఉపాధి సిబ్బందిని ఆదేశించారు.

వైభవంగా కోదండ రామ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఆదివారం సాయంత్రం ధ్వ జారోహణం తో ప్రారంభమై రాత్రి హంస వాహనంపై పురవీధులలో స్వామివారి ఊరేగారు. అదేవిధంగా సోమవారం ఉదయం సింహ వాహనంపై స్వామివారు ఊరేగారు. సుమారు వంద సంవత్సరాలు పైబడిన చరిత్ర కలిగిన ఈ ఆలయం లో ప్రతి ఏటా వైభవంగా బ్రహ్మోత్సవాలు ఆన వాయితీగా జరుగుతున్నాయి. ఈరోజు రాత్రి హనుమంత వాహనం,4న ఉదయం శేష వాహనం, రాత్రి కల్యాణోత్సవం గరుడ సేవ,5న గజవాహనం, 6న రథోత్సవం, ఎనిమిదిన చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

దళిత క్రిస్టియన్లను దళితుల్లో చేర్చడం ఆపండి:బిజెపి

విశాలాంధ్ర - పుంగనూరు: దళిత క్రిస్టియన్లను దళితుల్లో చేర్చే జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాజంపేట పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పుంగనూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం రోజున ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులను దళితుల్లో చేర్చడం వలన వారందరికీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు లభించడం జరుగుతుందని దీనివలన నిజమైన దళిత బిడ్డలకు గిరిజన సోదరులకు రిజర్వేషన్లు అన్యాయం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ సోదరుల ఓట్లను దండుకోవడం కోసం ఈ జీవోను తేవడం జరిగిందని ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని కోరుతున్నామన్నారు ప్రభుత్వం మొండి వైఖరితో ముందుకు వెళితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాజారెడ్డి మల్లికా రాణి కుమార్ నరసింహులు బాబు ఆదినారాయణ గణేష్ రాజా జెట్టి చిన్ని కిషోర్ రమేష్ గంగాధర్ రాము రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

వడ దెబ్బ రాకుండా తీసుకోవాలిసిన జాగ్రత్తలపై అవగాహన

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : వైద్యాధికారి విజయ చందర్ ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి సచివాలయం లో ని వివో సమావేశం లో సోమవారం హెల్త్ ఎడ్యుకేషన్ సావిత్రి ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. వడదెబ్బ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వహణ గురించి ఓ ఆర్ ఎస్ , ఇంటిలో అందుబాటులో ఉండే పానీయములు ప్రాధాన్యత మరియు, అసంక్రమిత వ్యాధులు నివారణ ,జ్వరములు పరిసరముల పరిశుభ్రత గురించి చేతులు వ్యక్తిగత శుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. గర్భవతులు చేసుకోవాల్సిన పరీక్షలు జాగ్రత్తలు పోషకాహారము గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని లింగసమానత గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో సిసి వసంత,.ఆశా జయమ్మ పాల్గొన్నారు.

బోయ-వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు

విశాలాంధ్ర - తిరుపతి : బోయ-వాల్మీకులను ఎస్ టి ల జాబితాలోచేర్చ రాదని చేర్చితే జిల్లా వ్యాప్తంగా ఎస్టీలను సమీకరించి ఆందోళన చేపడుతామని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఎరుకల యానాది సంఘాల నాయకులు సుగుణ రాజా లు డిమాండ్ చేశారు. సోమవారం బంగారుపాలెం మండలం లోని ఎరుకల యానాదులు నాయకులు తాసిల్దారు బెన్ రాజును కలిసి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీలకు రిజర్వేషన్ అంతంతమాత్రంగా ఉందని అలాగే అభివృద్ధిలో కూడా చాలా వెనుకబడి ఉన్నారని బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల ఎరుకల యానాది సుగాలి లు నష్టపోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు .బోయ వాల్మీకులు ఇప్పటికే అభివృద్ధి చెంది ఉన్నారని వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల ఎస్టీలకు అందవలసిన రిజర్వేషన్ ఫలాలను వారు అనుభవించే అవకాశం ఉండదని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం శోచనీయమన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బోయ వాల్మీకి లను ఎస్టిలో చేర్చడాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని సుగుణ, రాజులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శశి కుమార్, వసంత్, రాజా, కుమారస్వామి, భారతి, మీనా, సురేంద్రబాబు త్యాగరాజ ,రెడ్డమ్మ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్ పబ్లిక్ పరీక్షలు

తొలిరోజు పరీక్షకు 177 మంది విద్యార్థులు గైర్హాజరు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో ప్రశాంతంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 115 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ , జిల్లా పరిశీలకులు మువ్వా రామలింగం , జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావులు పలు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. చిత్తూరు నగరంలోని 75- దొడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, విజ్ఞాన దీప్తి స్కూల్ లను జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెంట్ లకు , సిబ్బందికి జాయింట్ కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలికసదుపాయాలను ఏర్పాటు చేయడంతో పాటు నో మొబైల్ జోన్ గా పరీక్షాకేంద్రాలుగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెంట్ లతో సహాపరీక్షా కేంద్రంలోనికి ఎవ్వరి కీ మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరాదన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు. తొలి రోజు జిల్లా వ్యాప్తంగా మొత్తం 21658 విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సిందిగా 21481 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 177 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ పరీక్ష నిర్వహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా నియమించిన మువ్వా రామలింగం సైతం పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు .పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులను పోలీసులు తనిఖీ చేసిన తర్వాతనే లోపలికి అనుమతించారు. పలు పరీక్షా కేంద్రాలలో విద్యార్థుల తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు దగ్గరుండి పరీక్షా కేంద్రం వరకు వచ్చి వారికి ఆల్ ది బెస్ట్ చెబుతూ పిల్లలను పరీక్ష కేంద్రంలోకి పంపించారు. జంబ్లింగ్ విధానంలో పరీక్షలు నిర్వహించడంతో ఒకే పాఠశాలలకు చెందిన విద్యార్థులను నాలుగైదు పాఠశాలలకు పరీక్షలు రాసే విధంగా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. దీనికి తోడు గత ఏడాది చిత్తూరు జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో పలు ప్రశ్నాపత్రాలు ముందుగా లీక్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేందర్ రావు ఆధ్వర్యంలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. పరీక్షల విధులకు హాజరయ్యే సిబ్బంది తప్ప ఏ ఒక్కరిని పరీక్ష కేంద్రంలోకి అనువదించకుండా గట్టి చర్యలు తీసుకు న్నారు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులతోపాటు సచివాలయ మహిళా పోలీసులు సైతం విధులు నిర్వహించారు. సోమవారం ప్రతి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సందడి వాతావరణం నెలకొంది. పలుచోట్ల ఆర్డీవోలు సైతం పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు.

పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు:18 మంది అరెస్ట్

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం పట్టణంలో అక్రమంగా నిర్వహిస్తున్న వ్యభిచార గృహంతో పాటు పేకాట స్థావరంపై పక్కా సమాచారం తో దాడులు నిర్వహించినట్లు అర్బన్ సీఐ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని వజ్రవేలు శెట్టి వీధిలో ఏ.వి శంకరప్ప బిల్డింగులో బెంగుళూరు, తిరుపతి ప్రాంతాల నుండి అమ్మాయిలను పిలిపించి వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచరంతో దాడులు చేసి వ్యభిచార గృహ నిర్వాహకులు ముగ్గురు తోపాటు ఆరుగురు విటులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని సీఐ టీ. శ్రీధర్ పేర్కొన్నారు. అదేవిధంగా తంబిగానిపల్లి సమీపంలోని గుట్టల్లో పేకాట స్థావరంపై దాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 12,500 రూపాయలు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం వ్యభిచార గృహం పై దాడి తోపాటు పేకాట గ్యాంబ్లింగ్ స్థావరం పై దాడికి సంబంధించిన రెండు కేసుల్లో సోమవారం 19 మందిని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో అర్బన్ ఎస్సై శివకుమార్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గ్యాంబ్లింగ్ స్థావరాలు నిర్వహించినా, వ్యభిచార గృహాలు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని కుప్పం అర్బన్ సిఐ శ్రీధర్ హెచ్చరించారు.

స్వీపర్లలకు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి: కలెక్టర్ ఎదుట నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రభుత్వ పాఠశాల పనిచేస్తున్న ఆయాలు స్వీపర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట పలువురు ఆయాలు స్వీపర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కూల్ ఆయా అండ్ స్వీపర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్ .జయ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలు స్వీపర్లు ల సమస్యలు పరిష్కారం కోసం సోమవారం ఏ ఐ టి యు సి రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిరసన కార్యక్రమం చెప్పడం జరిగిందన్నారు .ఏ పీ లో ప్రభుత్వ పాఠశాల లో పనిచేస్తున్న ఆయముల స్వీపర్లు ప్రభుత్వ పాఠశాల ఆవరణములు మరియు టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచడానికి బాల బాలికలకు అనారోగ్యం బారిన పడకుండా పరిశుభ్రం చేస్తూ ఆ య మ్ములక ప్రభుత్వం 6000వేతనం ఇస్తున్నది. ఆయాలు అంటే చిన్న పిల్లలకు అన్నం తినిపించి వారి అలన పాలన చూసే వారిని ఆయాలు అంటారు. కానీ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయాలను పారిశుద్ధ కార్మికులు పనిచేసే పనికంటే ఎక్కువగా చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వము వీరిని పారిశుద్ధ కార్మికులుగా గుర్తించి పారిశుద్ధ కార్మికులకు వర్తించే జీవోలను వర్తింపచేసి 21000రూపాయల వేతనం చెల్లించాలి. అదేవిధంగా వందమందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలో అదనంగా ఇంకొక ఆయాను. స్కూల్ విలీన ప్రక్రియలో తొలగించబడిన ఆయాలను మరొక చోట ఉద్యోగం ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకురాలు యన్ .జయలక్ష్మి, లతా తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర కు వినతి పత్రాన్ని అందజేశారు.

ఘనంగా ఆర్.కె అబాకస్ విద్యాసంస్థల 11వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : ఆర్.కె అబాకస్ విద్యాసంస్థల 11వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక యూత్ హాస్టల్ నందు ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యాసంస్థల అధినేతలు విచ్చేసి ఆర్.కె.అబాకస్ శిక్షణను పూర్తి చేసుకున్న 5 విభాగాలల (లెవల్స్) నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు నగదు బహుమతి, మెడల్స్, మెమొంటోలు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ప్రతి ఒక్క విద్యార్థికి అందించారు. అనంతరం పిల్లలు తల్లిదండ్రుల ప్రేమను చాటుతూ, విద్యాసంస్థల గొప్పతనాన్ని, విద్యార్థుల క్రమశిక్షణను చూపే సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నలంద హైస్కూల్ ఓబుల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ క్షణకాలంలో కంప్యూటర్ కంటే వేగంగా చేసే పిల్లలను చూసి ఆనందించారు. ఇలాంటి శిక్షణ తీసుకుంటే పోటీ ప్రపంచంలో ప్రథమ ర్యాంకులు సాధించవచ్చునన్నారు. మరో విశిష్ట అతిథి గగన్ స్కూల్ అధినేత కానాల సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుండి గణిత సూత్రాలు, వేదగణితము, నియమ నిబంధనలు అలవర్చుకుంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఎస్వి ఐఐటి కాలేజి అధినేత ఓం ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు కథలు వంటి కార్యక్రమాలు అబాకస్ నందు నేర్చుకొనుట వలన జ్ఞాపకశక్తి, సృజనాత్మకత పిల్లల్లో పెంపొందుతాయన్నారు. ఆర్.కె. అబాకస్ సంస్థ అధినేత ఆర్.కె.రెడ్డి మాట్లాడుతూ ఛార్లెస్ బబేజ్ కనుగొన్న అబాకస్ మూల ఆధారంగా, అంచలంచెలుగా లెక్కలు కట్టే సాధనాలు రూపొందించబడుతూ వచ్చి కాలక్రమేణా, నేటి ఎలక్ట్రానిక్ కాలిక్యులేటర్ల వేగం, వాడుక కూడా చాలా ఎక్కువైందన్నారు. ప్రస్తుత కాలంలో అబాకస్ ఒక పాతబడిపోయిన పురాతన వస్తువుగా కనిపిస్తుందని తెలిపారు. అబాకస్ కు ఆధార సూత్రం, దాని తీగలకు అమర్చిన పూసల సంఖ్యలు. ఒక్కో తీగకు ఉన్న పూసల సంఖ్య, ఒక సంఖ్యలోని ఒక్కో స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. సంఖ్యాశాస్త్రంలోని ప్రాథమిక విధానాలైన కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం చేయడానికి ఉపయోగిం పబడిన ప్రథమ సాధనం అబాకస్ అని తెలిపారు. అబాకస్ విద్య నేర్చుకున్న విద్యార్థులు కూడిక, తీసివేత, గుణకారం మరియు భాగహారం యొక్క ప్రాథమిక విధులను గణించడంతో పాటు, అబాకస్ క్యూబిక్ డిగ్రీ వరకు మూలాలను లెక్కించగలరని చెప్పారు. ఆర్.కె అబాకస్ విద్యాసంస్థల 11వ వార్షికోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆర్కె అబాకస్ చిన్నారులు ప్రతి ఏటా రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ర్యాంకులు సాధించుటకు అబాకస్ విద్యా ఎంతో ఉపయోగపడుతుందని తల్లిదండ్రులకు వివరించారు. ఆ సంస్థ డైరెక్టర్ టి.పి.కె విమల మాట్లాడుతూ అబాకస్ విద్య వాడుకలో మేథో సంపత్తిని పెంపొందింజేస్తుందని వివరించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఆర్.కె అబాకస్‌లో చేరి అబాకస్ విద్య నభ్యసించడం వలన గణితంపై భయం పోయిందని, తేలికగా ఎంతటి లెక్కనైనా ఇట్టే చేయగలుగుతున్నామని చెప్పారు. లెవల్ నుంచి లెవల్‌కు గణితంపై విద్యార్థి పట్టు పెరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆర్.కె. అబాకస్‌లో చేర్చక ముందు మా పిల్లలకు గణితంపై భయం ఉండేదని, అబాకస్ విద్య నభ్యసించడం వలన ఆ భయం పోయి చకచకా ఎక్కాలు చెప్పగల, లెక్కలు చేయగల స్థాయికి తీసుకువచ్చిన ఆర్.కె. అభాకస్ సంస్థల యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు. అబాకస్ పిల్లలకు లెక్కలు వేగంగా చేయగల సామర్థ్యాన్ని పెంచుతోందని, శ్రద్ధను, ఏకాగ్రతనూ పెంచడం కోసం కొన్ని మెదడుకు సంబంధించిన ఎక్స సైజ్ లు నేర్పిస్తారని, అయితే విద్యార్థి తల్లిదండ్రులు దీనిని ఇంటిదగ్గర సాధన చేయించుకుంటే పిల్లలకు మరింత విజ్ఞానం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సేవా సమితి, ప్రముఖ న్యాయవాది ఎన్.రాజారెడ్డి, పి.దివాకర్‌రెడ్డి రాజు, కుమార రాజారెడ్డి, అన్నమయ్య డాన్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీరామ్, వినయశ్రీ, యోగానంద్‌రెడ్డి, రవీంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్స్ పోటీలు

విశాలాంధ్ర-తిరుపతి : తిరుపతి జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాడీ బిల్డింగ్ పోటీలు తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ పర్యవేక్షణలో సోమవారం స్థానిక యూత్ హాస్టల్ లో నిర్వహించారు. చిత్తూరు,తిరుపతి జిల్లా స్థాయి పోటీలు ముగిసాయి.ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్,కార్యదర్శి ఆర్ శ్రీధర్, గౌరవ అతిథులుగా ఆర్పీఎఫ్ సి మధుసూదన్, ఎస్ సుబ్బరాయుడు,గౌరవ అతిథులుగా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ ఈశ్వర ప్రసాద్, జిమ్నాస్టిక్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ వి శివప్రసాద్,పాట్రన్ వైఎస్ బాబు,పి జయ శేఖర్ పాల్గొని విజేతలకు ట్రోఫీల్డ్ తో పాటు మెడల్స్ ని బహుకరించారు.జిమ్నాస్టిక్స్ జిల్లా విజేతగా బాలుర విభాగంలో ఎం వంశీ బాలికల విభాగంలో స్విమ్స్ నందు బిఎస్సి నర్సింగ్ మూడవ సంవత్సర విద్యార్థిని బండి చైతన్య ఛాంపియన్స్ గా నిలిచారు.బాడీ బిల్డింగ్ పోటీలలో 55 కేజీల విభాగంలో మనీ,75 కేజీల విభాగంలో జె రవి,80 కేజీల విభాగంలో మొహుద్దీన్ ఛాంపియన్లుగా నిలిచారు. అనంతరం జరిగిన చాంపియన్ ఆఫ్ ఛాంపియన్ పోటీలలో జే రవి కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు శ్రీకాకుళం జిల్లాలో పార్వతీపురం నందు జరగబోయే రాష్ట్ర క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సమీక్షించిన జడ్పిటిసి



విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పూర్తి చేయించే బాధ్యత గ్రామ సచివా లయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లదేనని స్థానిక జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు.సోమవారం సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలగణేష్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా గ్రామ సచివాలయాలు,ఆర్బికే, హెల్త్ క్లినిక్ తదితర భవన నిర్మాణాలు కొనసాగు తున్నట్టు చెప్పారు. అయితే నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగడం పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ఇంజనీరింగ్ అసిస్టెంట్లు దీనిపై దృష్టి సారించి పనులను వేగవంతం చేయాల్సి ఉందన్నారు. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి సంబంధిత ఇంజనీర్లు ఎస్ఎస్ఆర్ రేట్లు రికార్డ్ చేస్తే గుత్తేదారులు పనులు చేయడానికి ముందుకు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈనెల 14వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణాల ప్రగతి కనిపించకపోతే అధికారులే దీనిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుం దన్నారు.ఈ సమీక్ష సమావేశంలో పంచాయితీరాజ్ డిఈ మధు సూదన్, ఆర్డబ్ల్యూఎస్‌డిఈమురళీధర్,సర్పంచులు శేఖర్, మునిస్వామి, బాలాజీ, గుత్తేదారులు కనకరాజు,వెంకటేశ్వర్లు,బాబు,శ్రీరాములు రెడ్డి, సన్యాసయ్య, పలువురు గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సోలార్ వీధి లైట్లు వితరణ

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండ లంలోని కొలత్తూరు పంచాయతీకి 10 సోలార్ వీధి లైట్లను సోలార్ ప్లాంట్ మేనేజర్ భరత్ కుమార్ సోమవారం అందించారు. కొలత్తూరు పంచాయతీ వైసీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ రవికుమార్ తమ పంచాయతీలో సోలార్ వీధి లైట్లను అమర్చాలని తలచి కొల త్తూరు లోని సోలార్ ప్లాంటూ నిర్వాహ కులను కోరగా వారు వెంటనే స్పందించి సుమారు 2 లక్షలు విలువ చేసే10 సోలార్ వీధి లైట్లను ఇచ్చారని వాటిని గ్రామాల్లో అవసరమైనా చోట అమర్చినట్లు వారు తెలిపారు. తమ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ప్రసాద్ రెడ్డి సర్పంచ్ రవికుమార్ ను గ్రామస్థులు అభినందనలు తెలియచేశారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు పరిధిలో పదో తరగతి పరీక్షలు రాయడానికి మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఏడు సెంట్రల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో 1401 విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది కానీ 1381 మంది విద్యార్థులు పరీక్షలు రాసి 20 మంది విద్యార్థులు హాజరు కాలేదు పరీక్ష కేంద్రాలను ప్రత్యేక అధికారి సీతారామయ్య తనిఖీ చేయడం జరిగిందని కస్టోడిని అధికారి రుద్రాణి పేర్కొన్నారు ఏ సెంటర్లో కూడా మాస్ కాపీయింగ్ జరగలేదని దాంతో ప్రశాంతంగా మొదటి రోజు పరీక్షలు జరిగాయన్నారు.

వైభవంగా ద్రౌపది కల్యాణోత్సవం వేడుక

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు లో నిర్వహించు మహాభారత యజ్ఞంలో అంగరంగ వైభవంగా ద్రౌపది కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. అర్చకులు శ్రీనివాస్ దీక్షితులు వేద మంత్రోత్సవాల నడుమ ద్రౌపతి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని భక్తులు అధిక సంఖ్యలో తిలకించారు. ఉభయ దారులుగా పాళెం సర్పంచ్ సరస్వతి వెంకటరమణ, కల్లూరు-2 మాజీ ఎంపీటీసీ సభ్యులు సురేఖ మునీశ్వర దంపతులు వ్యవహరించారు. కళ్యాణోత్సవం వేడుకలకు విచ్చేసిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

పది పరీక్షలకు 16 మంది గైర్హాజరు:ఎంఈవో

విశాలాంధ్ర - వి. కోట: మండలంలో సోమవారం ప్రారంభమైన పదో తరగతి తెలుగు, ఉర్దూ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని ఆరు పరీక్షా కేంద్రాలను మండల విద్యాధికారి, ఎంపీడీఓ, తహసీల్దార్, లతో పాటు జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించారు. కాగా మండలంలో మొదటి రోజునే 16 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు. మొత్తం 1139 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సిఉండగా 1123 విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని మండల విద్యాధికారి చంద్రశేఖర్ పత్రికలకు తెలిపారు.

కాశీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవలంపేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రకాష్ స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయదారులుగా దేవళం పేట చెందిన కుమ్మర శాలివాహన సేవా సంఘం కమిటీ సభ్యులు చీమలమర్రి గురుస్వామి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు

విశాలాంధ్ర - గంగవరం: మండలంలో సోమవారం నుండీ జరిగిన పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు విద్యాశాఖ అధికారి తెలిపారు. మండల పరిధిలోనిపొన్నామాకులపల్లి, కళ్లుపల్లి, గంగవరం ఉన్నత పాఠశాలల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

స్పందనకు 286 అర్జీలు

విశాలాంధ్ర -చిత్తూరు : స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు.ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ ఎన్.రాజశేఖర్ తో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం:286 అర్జీలు రాగా,ఇందులోరెవెన్యూ శాఖకు సంబంధించి 205, అర్జీలు ఉండగా 81 అర్జీలు ఇతర శాఖ సంబంధించినవిగా అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, నగరపాలక సంస్థ లో కమిషనర్ అరుణ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం సందర్భంగా పలు సమస్యపై వచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు.

మతుకువారిపల్లెలో కంటి వెలుగు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం మతుకువారిపల్లెలో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి జానకిరావు ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. హై ఆర్టిఫిషియన్ పెంచలయ్య కంటి పరీక్షలు నిర్వహించి కంటి వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శారద, హరిత, నెహ్రా, జాకీర్ హుస్సేన్, అంజలీదేవి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్ళలో రాష్ట్రంలోనే

తిరుపతి మొదటి స్థానం

విశాలాంధ్ర - తిరుపతి : పన్ను వసూళ్ళలో, చాలా కాలంగా బకాయి వున్న పన్నులు వసూళ్ళు చేయడంలో రాష్ట్రంలోనే తిరుపతి మొదటి స్థానంలో నిలవడం జరిగిందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి తెలియజేస్తూ రెవెన్యూ అధికారులను ప్రసంసించారు. తిరుపతి నగరంలోని 68,913 ఆస్తులకు సంబంధించి రావల్సిన పన్నులు, బకాయిలు 65,92,72,936 రూపాయలు రావల్సి వుండగా 63,26,88,793 రూపాయలను 96 శాతంతో వసూళ్ళు చేసి రాష్ట్రంలోనే తిరుపతి మొదటి స్థానం రావడం జరిగిందన్నారు. పన్ను వసూళ్ళకు కృషి చేసిన తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిసి చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రెవెన్యూ అధికారి కె.ఎల్.వర్మాను, రెవెన్యూ ఇన్స్ పెక్టర్లు రాజశేఖర్, శంకరయ్య, శ్రీనివాసులు రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సూరిబాబు, మధుసూధన్ రెడ్డి, ప్రకాష్, నవీన్, జ్యోతీష్ రెడ్డిలను సోమవారం స్పందనలో ప్రత్యేకంగా మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణలు అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రెవెన్యూ అధికారి కె.ఎల్.వర్మా మాట్లాడుతూ పెద్దల సూచనలతో తమ ఆర్.ఐ.ల తోడ్పాటుతో నగరంలోని 102 సచివాలయ అడ్మిన్లు, ఇతర సెక్రటరీల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం పన్నులపై వడ్డీ మాఫీ చేసిన విషయాన్ని ప్రతి ఒక్క ఆస్తిదారులు, బకాయిదారుల వద్దకు వెళ్లి వివరించి వసూళ్ళు చేయడం జరిగిందన్నారు.

మెగాడీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదలచేయాలి

- ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ఎం.రామకృష్ణ కత్తిరవి మాట్లాడుతూ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ, పి ఈ టి పోస్టులు భర్తీ చెయ్యాలిగత 4 సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాకపోవడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది బిఈడి టిటిసి చదివిన నిరుద్యోగ యువకులు తీవ్రంగా నష్టపోతున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలయినా ఒక్క డీఎస్సీ ప్రకటన రాకపోవడంతో వయోపరిమితి మించిపోయి నిరుద్యోగులుగా మారిపోయే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పీఈటి పోస్టు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న నేపథ్యంలో మెరుగైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయ, పి ఈ టీ పోస్టులు భర్తీ చేయడం ద్వారానే విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్య అందించే అవకాశం ఉంది . కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా 50వేల పైగా ఉపాధ్యాయ పోస్టులు ఆంధ్రప్రదేశ్లో ఖాళీగా ఉన్నాయి చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీలపై స్పష్టత ఇవ్వకుండా గా నిరుద్యోగం మోసం చేయడం ద్వారా తీవ్రంగా నష్టపోతారు. ప్రభుత్వము అనుకున్న 100% అక్షరాస్యత సాధించాలని లక్ష్యం నెరవేరాలంటే ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పిఈటి పోస్టులు భర్తీ చేయడమే ఏకైక మార్గం. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కార కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని కోరుతూ మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పిటి పోస్ట్ లు పెంచాలి ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు .కార్తీక్.

మెగా డీఎస్సీ గ్రూప్-2 విడుదల చేయాలి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 35వేల ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ, 5600 పోస్టులకు గ్రూప్ 2 నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఈరోజు కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ జయచంద్ర జిల్లా అధ్యక్షులు కార్యదర్శి నరేంద్ర,సుమన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ కృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం ఖాళీలన్నింటినీ కలిపి ప్రతి సంవత్సరం డీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు డీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. డిసెంబర్ 22వ తేదీ పార్లమెంటులో కేంద్ర మంత్రి ధర్మేంద్ర డివైఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు ఏపి రహీం రాజ్యసభ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆంధ్రప్రదేశ్లో 50667 ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కానీ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసన మండలిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని అడుగుతే కేవలం 774 పోస్టులే ఖాళీగా ఉన్నట్లు నిరుద్యోగులను మోసం చేసే విధంగా కుట్రపూరితమైన సమాధానం చెప్పారని తెలిపారు. గతంలో జాబ్ క్యాలెండర్ లో కానిస్టేబుల్ గ్రూప్ టు ఉద్యోగాల పైన కూడా ఇలాంటి ప్రకటనలే రాష్ట్ర ప్రభుత్వం చేసింది. ఇలాంటి అసంబద్ధ ప్రకటనలను మానేసి వాస్తవంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలకు తక్షణమే 25వేల పోస్టులతో డీఎస్సీని ప్రకటించాలని 5600 పోస్టులతో గ్రూప్ 2 ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏప్రిల్ 20వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు నిరుద్యోగులతో కలుపుకొని అన్ని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో దిగవలసి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నవీన్, రుపుచంద్, సురేష్,చరణ్ ఎస్ ఎఫ్ ఐ నాయకులు రవి అక్బర్ సురేష్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-తొట్టంబేడు: జగనన్న కాలనీల్లో నిర్మించే ఇళ్లకు రూ.5 లక్షల వంతున మంజూరు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.తులసిరాజన్ డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తొట్టంబేడు సచివాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా తులసి రాజన్ మాట్లాడుతూ... జగనన్న ఇళ్ల నిర్మాణానికి ప్రస్తుతం రూ.1.80లక్షలు మాత్రమే ప్రభుత్వం ఇస్తోంద ్నారు. ఈ నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చేవే అన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పైసా కూడా విడుదల చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్షలతో పేదలు ఇళ్లు నిర్మించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిమెంటు, స్టీల్, ఇటుక, కంకర, కూలీల ధరలు విపరీతంగా పెరగడంతో ఇళ్ల నిర్మాణం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అందుకే యూనిట్ ధర పెంచాలని తాము డిమాండు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇక టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారులకు పంపిణీ చేయాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్ర ్మంలో వ్యవసాయ కార్మిక సంఘం శ్రీకాళహస్తి ఏరియా కార్యవర్గ సభ్యులు రుద్రపాకు శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం శివకు మార్,ఎం నరసయ్య టి.క్రిష్ణమ్మ, టి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరించండి

రైతులు ,ఇళ్ల స్థలాల నిరుపేదలకు న్యాయంచేయాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి జిల్లా తిరుపతి అర్బన్ శెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శెట్టిపల్లి రైతులు ఇళ్ల స్థలాల పేదలకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లేనందువల్ల స్పందనలో డిఆర్ఓకు సీపీఐ బృందం పి మురళి , చిన్నం పెంచలయ్య , జె. విశ్వనాథ్ లు వినతి పత్రం సమర్పించడమైనది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారం కోసం అనేక రకాలుగా రైతులు ఇళ్ల స్థలాల నిరుపేదలు ఆర్డిఓ కార్యాలయం , కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగిన సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపకుండా నాన్చుడ్ ధోరణి వ్యవహరిస్తూ పేదలకు సరైనటువంటి సూచన చేయకుండా ఉన్నట్టుండి కలెక్టర్ గారు శెట్టిపల్లి గ్రామ పంచాయతీని తిరుపతి కార్పొరేషన్ లో విలీనం చేస్తామని ప్రకటన చేయడం రైతులకు పేదలకు భయాందోళన కలిగిస్తుందన్నారు. పంచాయతీని కార్పొరేషన్ లో విలీనం చేయడం సిపిఐ స్వాగతిస్తుందని కానీ అక్కడ భూ సమస్య ఏమేరకు పరిష్కారం జరిగిందో ప్రకటన చేయకపోవడం బాధాకరం అన్నారు . తుడా కు గతంలో ఇచ్చిన రాష్ట్ర క్యాబినెట్ జీవో రద్దు చేశారా? రద్దు చేసిన తర్వాత నగరపాలక సంస్థకు విలీనం చేశారా? శెట్టిపల్లె భూ బాధితుల సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తున్నారో తిరుపతి జిల్లా రెవిన్యూ యంత్రాంగం స్పష్టం గా తెలపాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారులందరూ 60 : 40 పర్సెంట్ ప్రకారం భూ సమస్య పరిష్కరిస్తామని చెప్పి అందుకు బాధితులందరూ అంగీకరించిన ప్రభుత్వం మాత్రం పరిష్కరించకుండా ఎమ్మెల్యేల కుమ్ములాటలతో రైతులకు పేదలకు అన్యాయం జరగబోతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తిరుపతి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి భూములు సమస్య పరిష్కారం చేయకపోతే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పేదల పక్షాన నిలబడి ఆ భూములలో ఇండ్లు నిర్మిస్తామని ఎన్ని కేసులు వచ్చినా భరిస్తావని బాధితులకు భరోసా ఇచ్చారు తక్షణం ప్రభుత్వ స్పందించాలి భూ సమస్య పరిష్కరించాలి లేకుంటే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

నూతన తహశీల్దార్‌కు జడ్పీటిసి చిరు సత్కారం

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు తాహాశీల్దారుగా అజ్మతుల్లాఖాన్ స్వర్ణ జ్యోతి స్థానంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పదవీబాధ్యతలను స్వీకరించిన విషయం తెలిసిందే. సోమవారం జడ్పీటీసీ మన్నెం శీనయ్య శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మండల ప్రజాప్రతినిధిగా తాను సహాయ, సహకారాన్ని సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.

ప్రశాంతంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేడు: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగానే సత్యవేడు పట్టణంలో మూడు కేంద్రాలను కేటాయించారు. ఈ నేపథ్యంలో జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో 231 మంది విద్యార్థులకు230 వందే హాజరు కాగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 186మంది విద్యార్థులకు 180 మంది హాజరు కాగా 6 మంది గైరాజరయ్యార అయినట్టు అధికారులు పేర్కొన్నారు. బాలికల గురుకుల కళాశాలలో 212 మంది విద్యార్థులకు గాను212 హాజరయ్యారు.కాగా పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12-45 వరకు కొనసాగింది. తొలి రోజు విద్యార్థులు తెలుగు పరీక్షను రాశారు. ఈ నేపథ్యంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక ఎంపీడీవో బాల గణేష్, ఎస్ఐ పురుషోత్తం రెడ్డి తదితరులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల తీరుతనులను పరిశీలించారు.కాగా బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రానికి డిపార్ట్మెంట్ అధికారిగా హరినాథ్, బాలుర గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రానికి ఆదిశేషయ్య, బాలికల గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రానికి సుబ్రహ్మణ్యం రాజు పరీక్షల నిర్వహణ డిపార్ట్మెంట్ అధికారిగా వ్యవహరించడం జరిగింది.

ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలి (ఫోటో 18)

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఇండ్లు పథకం పేరుతో సెంటు స్థలం ఇచ్చిన పక్క ఇండ్లు నిర్మించి పేదలకు అందజేస్తామని తెలియజేసి ఇస్తామని ఇళ్ల స్థలాలను మంజూరు చేయడం జరిగింది ఇంటి నిర్మాణానికి 1,80,000 రూపాయలు రూపాయలు మాత్రమే ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది ఈ డబ్బులు ఇంటి నిర్మాణానికి ఏ మతం సరిపోదు గాని డొక్కాదని పెదలైన మాకు నివాస ప్రాంతాల నుండి ఎంతో దూర ప్రాంతాల్లో ఇంటి స్థలం కేటాయించినప్పటికీ అద్దెలు కట్టలేని పేద ప్రజలు సొంత ఇంటి కల ప్రభుత్వం పక్కా ఇంటి నిర్మాణానికి ఇస్తున్న 1,80,000 ఏమాత్రం సరిపోదు కనీసం ఒక్కొక్క ఇంటికి 500000 రూపాయలు మంజూరు చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.డిమాండ్స్...1. రాష్ట్ర ప్రభుత్వం జరగనున్న కాలనీలో ఇచ్చిన 35 లక్షల ఇళ్ల స్థలాల్లో పక్క గృహాలు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలి ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఆబోతుల బాలయ్య . జిల్లా కార్యవర్గ సభ్యులు మోదుగుల పార్థసారథి గారు మరియు పట్టణ కార్యదర్శ ఆనంద్ బాబు నియోజకవర్గ సమితి సభ్యులు తొండ అశోక బాబు మరియు తదితరులు పాల్గొన్నారు

సాగుభూమికి పట్టాలు ఇవ్వండి : సిపిఐ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండలంలోని కాటూరు గ్రామ రెవెన్యూ పరిధి లోని వి. ఎస్. పురం గ్రామ దళితులు సుమారు 50 సంవత్సరాల నుంచి. సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి.. కత్తి ధర్మయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తులసి రాజన్ లు డిమాండ్ చేశారు ఈ సందర్భంగ మాట్లాడుతూ స్థానిక వి .ఎస్. పురం గ్రామంలో సర్వే, నెంబర్లు 340,341,భూములను దళితులు పేదలు సిపిఐ అండతో సుమారు 50 సంవత్సరాలుగా సుమారు 70 దళితులు కుటుంబాలు ఈ భూమిని సాగు చేసుకుంటున్నారు అదే గ్రామానికి చెందిన కొంతమంది రాజకీయ పలుకుబడుతో రెవెన్యూ అధికారుల అండదండలతో బోగస్ పట్టాలు సృష్టించుకున్నారు అనుభవంలో ఉన్న దళిత రైతులను భయంతో గురిచేస్తామన్నారు ఇప్పటికైనా సాగులో ఉన్న రైతులకు రెవెన్యూ అధికారుల సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు భూములు స్థానికతరులు అనర్హులు చేతుల్లో ఉన్నాయని ఈ భూములన్నీ పేదలకుపంచడానికి స్థానిక ఎస్సీ ఎస్టీ బీసీ భూమిలేని నిరుపేదలతో కలసి సిపిఐ రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమిని ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాప్తంగా కోనేరు రంగారావు గారి సిఫారసులు అమలు చేయాలని మండలం లో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలి ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్, రుద్రపాక, శ్రీనివాసులు,కృష్ణయ్య, దాసు, శీనయ్య,పోలమ్మ, పీటర్,మణి,సిద్ధయ్య, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : సిపిఐ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : వరదయ్యపాలెం మండలం పెద్ద పాండురు గ్రామం సుబ్బానాయుడు కండ్రిగ, బుచ్చినాయుడు కండ్రిగ మండలం వివిఎస్ పురం గ్రామాలలో ఉన్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ సత్యవేడు సూళ్లూరుపేట నియోజకవర్గ కార్యదర్శులు చినిరాజు సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి పేదల హక్కు అనుభవంలో ఉన్న భూమిని ఉన్నఫలంగా పురావస్తు శాఖకు సంబంధించినదని గ్రామస్తులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా జెసిబి ప్రొక్లైన్లతోటి గోడలు కూల్చివేయడం దుర్మార్గమని 40 ఏళ్ల నుంచి అధికారులు నిద్రపోతున్నారా? పట్టాలు ఇచ్చినటువంటి భూములను అవి పురావస్తు శాఖకు సంబంధించినవని ప్రస్తుతం మాట్లాడడం సిగ్గుచేటని ఇదే విషయమై గతంలో కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని కలెక్టర్ గారు ఆర్డీవోకు విషయాన్ని దర్యాప్తు చేయమని చెప్పారన్నారు. అయితే స్థానిక రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే పేదలకు అన్యాయం జరుగుతున్నదన్నారు. పేదలకు అన్యాయం చేయాలని చూస్తే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఊరుకోదని పేదల పక్షాన వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతుందని హెచ్చరించారు అనంతరం ఆర్డీవో చంద్రముని గారికి వినతి పత్రం అందజేశారు ఆర్డిఓ గారు మాట్లాడుతూ ప్రస్తుతం అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను బేషరతుగా ఆపేస్తామని స్వయంగా వచ్చి దర్యాప్తు చేసిన తదుపరి కలెక్టర్ గారికి నివేదిక అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, సిపిఐ నాయకులు ఓ కుమార్, కృష్ణమూర్తి, వినోద్ కుమార్, సూర్య, బాలు, కాసిం భాయ్, మురళి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మద్యం దుకాణం దగ్ధం

రూ.70లక్షల ఆస్తి నష్టం - ఘటనపై అన్నీ అనుమానాలే

విశాలాంధ్ర-తొట్టంబేడు: తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం చిన్నసింగమాల వద్ద సోమవారం ఉదయం సుమారు 9.30గంటల సమయంలో ప్రభుత్వ మద్యం దుకాణం దగ్ధమైంది. ఈ ఘటనలో సుమారు రూ.55లక్షల విలువ చేసే మద్యం... రూ.15లక్షల విలువ చేసే ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతి అయిందని అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... శ్రీకాళహస్తి పట్టణ శివారులో పూతలపట్టు- నాయుడుపేట ప్రధాన రహదారి పక్కనే చిన్నసింగమాల వద్ద ప్రభుత్వ మద్యం దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ మద్యం దుకాణంలో ఇటీవల పెద్ద మొత్తంలో అక్రమాలు జరగాయని ఆరోపణ ఉంది. ఈ అక్రమాలపై ఎస్ఈబీ అధికారులకు కూడా సమాచారం అందినట్లు తెలిసింది. ఇంతలోపే ఈ ప్రభుత్వ మద్యం దుకాణం అగ్నికి ఆహుతి కావడం అనుమానాలకు తావిస్తోంది. ఈ మద్యం దుకాణంలో పని చేసే సిబ్బంది ఆదివారం రాత్రి విధులు ముగించుకుని యథావిధిగా తాళాలు వేసి వెళ్లారు. మరుదినం ఉదయం 9.30గంటల ప్రాంతంలో మద్యం దుకాణం నుంచి మంటలు చెలరేగాయి. ఇది గమనించిన స్థానికులు కొందరు మద్యం దుకాణంలో పని చేసే సిబ్బందికి... అగ్నిమాపకశాఖ వారికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చే లోపు ఈ దుకాణంలోని మద్యం, కంప్యూటరు. ఇన్వర్టరు, ఫ్రిజ్ వంటి ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మద్యం దుకాణంలో మంటలు చెలరేగి నిమిషాల వ్యవధిలో దగ్ధం అయ్యాయని ఎస్ఈబీ అధికారులు చెబుతున్నారు. అయితే మద్యం దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాలేదని ఆ శాఖ అధికారులు అంటున్నారు. మద్యం దుకాణంలో మంటలు చెలరేగిన తరువాత చిన్నసింగమాలకు చెందిన ఓ వ్యక్తి తమకు ఫోన్ చేసి అగ్ని ప్రమాదం జరిగిందని... విద్యుత్ సరఫరా కొంతసేపు ఆపాలని కోరడంతో కొంతసేపు సరఫరా ఆపినట్లు వారు చెబుతున్నారు. మద్యం దుకాణం ఎలా ఆహుతైందో అర్థం కావడం లేదని స్థానికులు అంటున్నారు. కాగా చిన్నసింగమాల ప్రభుత్వ మద్యం దుకాణంలో జరిగిన అక్రమాలు బయట పడకూడదనే ఉద్దేశ్యంతోనే ఓ పథకం ప్రకారం తగుల బెట్టారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక్కడ నాసిరకం మద్యం కూడా విక్రయించే వారని ఆరోపణ కూడా బలంగా ఉంది. పోలీసుల రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిజాయితీగా లోతైన విచారణ జరిపితే ఇక్కడ మద్యం దుకాణం ఎలా తగుల బడిందో వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

అక్రిడిటేషన్ కొత్త కార్డులు ఇచ్చేవరకు రెన్యువల్ చేయండి

- ఏపీయూడబ్ల్యూజే డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేవరకు ఉన్న కార్డు లను రెన్యువల్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఉద యం తిరుపతి జిల్లా డిఆర్ఓ శ్రీనివాసరావుకు వినతిపత్రంసమర్పించారు.మార్చి31 నాటికి అక్రిడేషన్ల గడువు ముగియ డంతో ప్రభుత్వం అక్రిడిటేషన్ల కోసం జీవో జారీచేసి ప్రక్రియ ప్రారం భించకపోవడం శోచ నీయం అన్నారు. కొత్త కార్డులు వచ్చేవరకు కనీసం ఉన్న వాటిని రెన్యువల్ కూడా చేయకపో వడం బాధాకరమన్నారు. తక్షణం రెన్యువల్ చేసి నూతన కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్, జిల్లా కన్వీనర్ నరేంద్ర, యూనియన్ నాయకులుచంద్రబాబు, నరేంద్ర రెడ్డి, కృష్ణయ్య, రాజు, రాధాకృష్ణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

గోపాలన్న పాలన అందించడమే లక్ష్యం

రేపటి నుంచి 'ఇంటింటికీ మీ బొజ్జల'

సుధీర్ బాబును మంచి మనసుతోఆశీర్వదించండి: బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గోపాలన్న పాలన అందించడమే తమ లక్ష్యమని దివంగత రాష్ట్ర మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో సోమవారం 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమం గోడ పత్రికలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి... బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు వివరించడానికి... 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరుతూ తన తనయుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ నెల 5వ తేదీ నుంచి 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారని ఆమె చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 5వ తేదీ బుధవారం ఉదయం 9.15గంటలకు తొట్టంబేడు మండలం చిన్నసింగమాల వీరభద్రస్వామి ఆలయంలో పూజలు చేసి కార్యక్రమం ప్రారంభిస్తారని బొజ్జల బృందమ్మ చెప్పారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు తన బిడ్డ సుధీర్ బాబును మంచి మనసుతో ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సుధీర్ బాబును ఎమ్మెల్యేగా గెలిపిస్తే తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి లాగా పాలన చేసి ఇక్కడ రామరాజ్యం స్థాపిస్తారని ఆమె చెప్పారు. రామరాజ్యం స్థాపన కోసం శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలందరూ తన తనయునికి అండగా నిలబడాలని ఆమె కోరుకున్నారు. శ్రీకాళహస్తిలో ప్రస్తుతం శ్రీరామచంద్రునికి... రావణునికి మధ్య యుద్ధం జరుగుతోందని ఆమె అన్నారు. ఈ యుద్ధంలో శ్రీరామచంద్రుడు తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. ఇందుకు ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికలే నిదర్శనమన్నారు. శ్రీకాళహస్తిలో అత్యధిక మంది యువత తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతుండటం శుభపరిణామమని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీకి శ్రీకాళహస్తి పట్టణం ఎంతో కీలకం అన్నారు. పురపాలక సంఘం పరిధిలో సుమారు 80శాతం ప్రజలు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నారన్నారు. అయితే అధికార పార్టీ నేతల బెదిరింపులకు భయపడి చాలా మంది బయటకు రావడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ వైపు వస్తే వైసీపీ వారు అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. సుధీర్ బాబుపై కూడా 15వరకు అక్రమ కేసులు పెట్టారన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేసే నేతలు, కార్యకర్తలపైనా అనేక అక్రమ కేసులు పెట్టారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలు... నెలకొన్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళతామన్నారు. అదేవిధంగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 30ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించడమే 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమం ప్రధాన ఆశయం అన్నారు. వారంలో ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. తొట్టంబేడులో ప్రారంభించే 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమం శ్రీకాళహస్తి, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లోని కూడా ఉంటుందన్నారు. ఈ నాలుగు మండలాల్లో ప్రతి గడపకూ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని తమను ఆశీర్వదించాలని సుధీర్ బాబు కోరను న్నట్లు బొజ్జల బృందమ్మ తెలిపారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్ర మంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ నమ్ముకున్న వారికి ఎప్పటికీ అన్యాయం జరగదన్నారు. చంద్రబాబునా యుడును మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్య దర్శి గాలి చలపతినాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు, దశరథాచారి, విజయకుమార్, సత్రవాడ ప్రవీణ్, రావిళ్ల ముని రాజానాయుడు, కాసరం రమేష్, సుబ్బయ్య, గాది పాకుల గోపీనాథ్, రాంబాబు నాయుడు,కృష్ణమనాయుడుపాల్గొన్నారు.

పద్మశాలి ఎంప్లాయిస్ ప్రాంతీయ సమావేశం

విశాలాంధ్ర - తిరుపతి: పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్, తిరుపతి జిల్లా ప్రాంతీయ సమావేశం శ్రీ బడిమల నాగయ్య కాలేజ్ వెంకటగిరి నందు జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ ప్రధాన కార్యదర్శి ్ త్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి సెల్వ రాజు తిరుపతి జిల్లా కార్యదర్శిశ్రీ రామ పరందామయ్య శ్రీరామ నాగేశ్వరరావు, మరియు చొప్పా వెంకటేశ్వర్లు మలవతు రమణయ్య ,మాడ మస్తాన్ చొప్పా సుబ్రహ్మణ్యం మాడా వేణుగారు, గోళ్ళవెంకట్రామయ్య ,వెంకటేశ్వర్లు ,దొంతుసుబ్బరాయుడు మరియు కడప మాజీ అధ్యక్షుడుఆనందమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా తిరుపతి జిల్లా వెంకటగిరి నందు అడ్వకేట్ గా పనిచేస్తున్న బడిమల సునీత గారిని నియమించడం జరిగింది.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో. గూడూరు.
ఐ.పి నెం. 5/2023

బిట్విన్;
చిట్టెటి వెంకటకృష్ణయ్య - పిటిషనర్
వి/ఎస్
మాకాటి రఘురామయ్య మరియు 9 మంది ఇతరులు - రెస్పాండెంట్లు

నోటీసు

పై ఐ.పి దావా నందు పైన తెలిపిన పిటిషనర్ రెస్పాండెంట్ నెంబరు 1 నుండి 10 వారిపై దావాను ధాఖలు చేసియున్నారు సదరు దావా 11.04.2023 నకు వాయిదా ఉన్నది కావున ఈక్రింది తెలిపిన నెం. 1 నుండి 10 వార్లు సదరు తేది ఉదయం గం॥10.30ని లకు స్వయముగా గాని వకీలు ద్వారా గాని సదరు కోర్టువారి ఎదుట హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

రెస్పాండెంట్లు.

1.మాకాటి రఘురామయ్య, 2.వెలుగు వెంకటరమణయ్య, 3.గొట్టికాటి నాగార్జున రెడ్డి, 4.నూతలపాటి రాధాకృష్ణయ్య, 5.చింతకాణి చంద్రయ్య, 6.పుట్టమనేని శేఖర్, 7.మెల్లకంటి అల్లెమ్మ 8.సాంబరెడ్డి వెంకటరమణమ్మ, 9.పొట్టూరు చెంచురామయ్య, 10 తాటిపాటి వెంకటసుబ్బారెడ్డి. రెస్పాండెంట్ నెంబరు 1 నుండి 3 ప్రతివాదులు నాయుడుపేట టౌన్ & మండలం, తిరుపతి జిల్లా వాస్తవ్యులు. రెస్పాండెంట్ నెంబరు 4,5,8 ప్రతివాదులు సింగనాల్లూరు గ్రామం & పోస్టు, దొరవారి సత్రం మండలం, తిరుపతి జిల్లా, రెస్పాం డెంట్ నెంబరు 6 మేనకూరు గ్రామం & పోస్టు, నాయుడుపేట మండలం, తిరుపతి జిల్లా, రెస్పాండెంట్ నెంబరు 7 కోటపోలూరు గ్రామం & పోస్టు, సూళ్ళూరుపేట, తిరుపతి జిల్లా, రెస్పాండెంట్ నెంబరు 9 మరియు 10 ప్రతివాదులు పోలురెడ్డి పాళెం గ్రామం & పోస్టు, దొరవారిసత్రం మండలం, తిరుపతి జిల్లా వాస్తవ్యులు.

ఆశ చెంచుకృష్ణయ్య, బి.కాం., బి.ఎల్., న్యాయవాది, నాయుడుపేట, తిరుపతి జిల్లా

పుత్తూరు పురపాలక సంఘము

ఇ ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు నెం.20/ఇ1/203-23

టెండరు నోటీసు నెం.20/ఇ1/2022-23 తేది: 03-04-2023

పుత్తూరు పురపాలక సంఘము నందు 15వ ఆర్థిక సంఘపు నిధులు, 2021-22 నుండి 2 పనులకు గాను (నిట్ నెం.89/2022-23 & 90/2022-23) రిజిష్టర్డు కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు పనికి సంబంధించిన పూర్తి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవలెను.

http://tender.apeprocurement.gov.in.

కమిషనరు
పుత్తూరు పురపాలక సంఘం